# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 30 నవంబర్ 2022




## రాజంపేటలో ఘనంగా
# సుబ్రణ్యంస్వామి షష్టి వేడుకలు

రాజంపేట అర్బన్, నవంబరు 29

ప్రభాతవార్త



రాజంపేట మండలం అమ్మవారిశాలలో పవిత్ర మార్గశిర మాసంలో సుబ్రమణ్యం షష్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుబ్రమణ్యంస్వామి సమేత ఉత్సవ విగ్రహాలకు అమ్మవారిశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టోత్తర శతనామళి పటించారు. సుబ్రణ్యంస్వామి స్తోత్రాన్ని ఆలపించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు. రాత్రి సుబ్రణ్యం షష్టి వేడుకలను పురస్కరించుకొని అమ్మవారిశాలలో అద్దాల మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టహారతులు ఇచ్చారు. అనంతరం ఊంజల్‌సేవలు నిర్వహించారు.

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి
## అధికారులను ఆదేశించిన కలెక్టర్ విజయరామరాజు





కడప, నవంబర్ 29 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డిసెంబర్ 2, 3 తేదీలలో రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా అధికారులందరు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ స్పందన హాలులో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై.. ఎస్పీ అన్బురాజన్, జేసీ సీ.ఎం.సాయికాంత్ వర్మ, కడప నగర పాలక సంస్థ కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్వో గంగాధర్ గౌడ్‌లతో కలిసి జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా గట్టి ఏర్పాట్లు చేయాలని విధులను కేటాయించిన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు.. పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు-ఈ సమావేశంలో.. పాడ ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి, కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు ధర్మచంద్రా రెడ్డి, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, డ్వామా, డిఆర్డీఏ పీడిలు యదుభూషన్ రెడ్డి, పెద్దిరాజు , డిఎంహెచ్ఓ డా.నాగరాజు, జి జి హెచ్ సూపర్ ఇన్ టెండెంట్ డా. వెంకటేశ్వర రావు,ఆర్ %డ% బి ఎస్ ఈ మహేశ్వర రెడ్డి, ఎస్ సి కార్పొరేషన్ ఈడీ వెంకట సుబ్బయ్య, డిటిసి మీరా ప్రసాద్, డీపీవో ప్రభాకర్ రెడ్డి ,సిపివో వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మదనపల్లెకు ముఖ్యమంత్రి రాక
## భారీ పోలీస్‌బందోబస్తు ఏర్పాట్లుతో సభా ఏర్పాట్లు పరిశీలన





ముఖ్యమంత్రి సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పిలు, ట్రైల్‌రన్ నిర్వహిస్తున్న పోలీసులు

మదనపల్లె, మదనపల్లెక్రైం, నవంబర్ 29 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మదనపల్లెకు వస్తుండడంతో భారీ బందోబస్తు ఏర్పాట్లును అధికారులు పరిశీలించారు. అన్నమయ్య జిల్లా ఏర్పాటు తరువాత తొలిసారిగా మదనపల్లెకు వస్తుండడంతో సభను విజయవంతం చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. బుధవారం ఉదయం 11గంటలకు బిటి కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్‌లో ముఖ్యమంత్రి దిగుతారని తెలిపారు. అక్కడ నుంచి కాన్వాయ్ ద్వారా బెంగుళూరు రోడ్డుమార్గాన, కదిరి రోడ్డులోని టిప్పు సుల్తాన్ మైదానంలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి చేరుకొంటారన్నారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించి విద్యార్థులతో ముఖాముఖిగా చర్చిస్తారు. అనంతరం నాలుగోవిడత విద్యాదీవెన పథకాన్ని ప్రారంభిస్తారు. అనంతరం స్థానిక నాయకులతో పరిచయ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ సభ ముగిసేవరకు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. జిల్లాకలెక్టర్ గిరిషా, జిల్లా ఎస్పి హర్షవర్ధన్‌రాజు, సిఎం కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురాం, ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నవాజ్‌బాషా, పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, చింతల రామచంద్రా రెడ్డిలు ఇప్పటికే పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ మార్గం సభా ప్రాంగణంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు స్వాగత తోరణాలు భారీగా వెలిశాయి. మదనపల్లె నియోజకవర్గం లోనే కాకుండా తంబళ్లపల్లె, పీలేరు, పుంగనూరు నియోజకవర్గాల నుంచి బస్సుల ద్వారా పెద్దఎత్తున జనసమీకరణ చేసేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా చేశారు.

### సిఎం సభకు 2వేల మంది భారీ పోలీస్ బందోబస్తు
### రోడ్‌షోకు ట్రయల్ రన్ నిర్వహించిన అధికారులు

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం మదనపల్లెకు రానుండడంతో 2వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బిటి కళాశాల మైదానంలో హెలిపాడ్ నుంచి సభా ప్రాంగణం టిప్పుసుల్తాన్ మైదానం వరకు అణువణువు గాలింపు చేపట్టారు. రోడ్డుషోకుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సిఎం పర్యటనకు అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, అనంతపురం, కడప జిల్లాల నుంచి బందోబస్తు కోస ం పోలీసులు మదనపల్లెకు తరలించారు. ఉదయం జిల్లా ఎస్‌పి స్వయంగా పోలీసుల విధులను కేటాయించారు. ఈ సందర్భంగా బిటి కలాశాల మైదానం నుంచి బహిరంగ సభ నిర్వహించే టిప్పుసుల్తాన్ మైదానం వరకు రోడ్డుషో జరగనున్నది. ఈ రోడ్డుషో బస్సు ద్వారా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లును పరిశీలించారు. ఈ రోడ్డుషో నిర్వహించే ప్రాంతంలో పోలీసులు ట్రైల్‌రన్ నిర్వహించారు. మొదట పోలీసు వాహనాలు ఆ తరువాత కాన్వాయ్, తరువాత సిఎం బస్సు, ఆ తరువాత సిఎం కాన్వాయ్‌తో పాల్గొనే వాహనాలు ఆ వెనుక పో లీస్ వాహనాలు ఏ విధంగా వెలుతాయి. ఎలా వస్తాయి, అందులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు దృష్టి సారించారు. ముఖ్యంగా ట్రాఫిక్‌ను ఇప్పటికే క్రమబద్ధీకరించిన పోలీసులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజలందరూరోడ్ షోలో పాల్గొనే విధంగా తగిన ఏర్పాట్లును చేశారు.



# మహిళాసాధికారితే జగన్ ప్రభుత్వ ధ్యేయం
## ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాష



కడప, నవంబర్ 29 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లోనే మహిళలకు పెద్ద పీఠ వేసి వారి అభ్యున్నతి కోసమే అహర్నిశలు కృషి చేస్తూ సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని దీవించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. మంగళవారం నగరంలోని 11 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ శ్రమతి కె. శ్రీలలిత, డివిజన్ ఇంచార్జ్ కె. భాస్కర్ ఆధ్వర్యంలో భాగ్యనగర్ కాలనీ సచివాలయం-2 పరిధిలోని మృత్యుంజయ కుంట, గంగమ్మ గుడి వీధులలో ని పలు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు నగర 11 వ డివిజన్ కార్పొరేటర్ శ్రమతి కె. శ్రీలలిత, డివిజన్ ఇంచార్జ్ కె. భాస్కర్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రమణ రెడ్డి, మున్సిపల్ ఈ ఈ కరీ ముల్లా, వైకాపా నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, షేక్ మహమ్మద్ షఫీ, నాయకురాళ్లు, వివిధ కార్పొరేషన్‌ల ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం స్వాధీనం
## ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు గుర్తింపు
## విజిలెన్స్ అధికారుల దాడిలో రేషన్ బియ్యం స్వాధీనం





గోడౌన్‌లో నిల్వ ఉంచిన రేషన్ బియ్యం, గోడౌన్‌లో రేషన్ బియ్యాన్ని తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు.

బద్వేలు, నవంబరు 29 ప్రభాతవార్త :

పట్టణంలో అర్ధ రాత్రి విజిలెన్స్ అధికారులు అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం గోడౌన్ పై దాడి చేశారు. రాబడిన సమాచారం మేరకు నెల్లూరు రోడ్‌లోని డాబా వద్ద ఒక గోడౌన్‌లో రేషన్ బియ్యాన్ని దర్శి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి నిల్వ చేశారు. ఈ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధం చేసినట్లు సమాచారం. రేషన్ బియ్యాన్ని ప్రజల వద్ద, డీలర్ల వద్ద, హాస్టళ్ళ వద్ద, ప్రభుత్వ పాఠశాలల వద్ద అక్రమంగా కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలించేందుకు నిల్వ చేశారు. విజిలెన్స్ అధికారులు ఒక్కసారిగా దాడి చేయడంతో రేషన్ బియ్యం తరలింపు బట్టబయలైంది. విజిలెన్స్ అధికారులు మాట్లాడుతూ అక్రమంగా రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లుగా గుర్తించడం జరిగిందని, నిల్వ ఉంచిన దర్శి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యాన్ని ఎవరి వద్ద నుండి కొనుగోలు చేశారు? ఎక్కడి నుండి వచ్చాయి? అనే దానిపై విజిలెన్స్ అధికారులు ఆరా తీస్తున్నారు.

# పోలీసు శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన కర్నూలు రేంజి డీఐజీ

కడప క్రైం, నవంబరు 29, ప్రభాతవార్త:



కడప నగర శివార్లలోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రాన్ని (డీటీసీ) వార్షిక తనిఖీల్లో భాగంగా కర్నూలు రేంజి డీఐజీ ఎస్.సెంథిల్‌కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా డీటీసీలోని పరేడ్ గ్రౌండ్, ప్రస్తుతం జరుగు తున్న ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ శిక్షణ తరగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించారు. జూనియర్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ శిక్షణ పురోగతిని ఆరా తీశారు. రాబోయే పోలీసు నియామకాలకు డీటీసీని మరింతగా తీర్చిదిద్దా లన్నారు. కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. అవుట్‌డోర్‌కు సంబంధించి ట్రైనీ లకు పీటీ, యోగా తరగతులను నిర్వహించడంతో పాటు స్పెషల్ పార్టీ సిబ్బందికి కూడా యోగా శిక్షణ ఇవ్వాలన్నారు. జిల్లాలోని పోలీసు సిబ్బంది అందరూ శిక్షణ పొందేలా చూడాలని ఆదేశించారు. డీఐజీ వెంట జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్, ఏఆర్‌డీఎస్పీ రమణయ్య, డీటీసీ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రావు, ఆర్ఐ సోమశేఖర్ నాయక్, ఎస్సైలు మరియన్న, శాంతమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతికే సంక్షేమ పథకాలు
## -ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి టౌన్.నవంబర్ 29 ప్రభాతవార్త



పేద ప్రజల అభివృద్దికి రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు రాయచోటి నియోజకవర్గం శాసనసభ్యుడు గడికోట శ్రీకాంత్ రెడ్డి చెప్పారు. మంగళవారం రాయచోటి మున్సిపాలిటి పరిధిలోని బోస్‌నగర్ 2వ సచివాలయం, 24వ వార్డులోని ఉదయం 7 గంటలకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను ప్రారంభించారు. పోస్ట్‌ఆఫీస్ వీధులలో, షిర్డీ సాయి మహిళా డిగ్రీకళాశాల వెనుక వీధులు, సరస్వతి వీధి, పూజారిబండ, వినాయక వీధి, ఖయ్యం మసీదు వీధులలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంనకు విశేష స్పందన లభించింది. శ్రీకాంత్ రెడ్డికి ఇంటింటికి గడప గడప తొక్కుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గురించి తెలియజెప్పారు. అర్హతే ఆదారంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందిస్తున్నారన్నారు. పారిశుద్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఇంటింటికి చెత్త సేకరణలో ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. జగనన్న పాలన భేషుగ్గా ఉందంటూ ఇంటింటా బోస్‌నగర్ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్‌రెహమాన్, పిఆర్‌టియు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు శ్రీనివాసరాజు, జానం రవీం ద్రయాదవ్, షిరిడిసాయిమహిళా డిగ్రీ కళాశాల డైరెక్టర్ మనోజ్‌రెడ్డి మదన్‌మోహన్‌రెడ్డి, హబీబుల్లా ఖాన్, బేపారి మహమ్మద్‌ఖాన్, జిన్నా షరీఫ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ తబ్రేజ్‌ఖాన్, కొలిమిచాన్‌బాష, జాకీర్, ఫయాజ్ అహమ్మద్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుకపై చర్యలు తీసుకోకపోతే కోర్టును ఆశ్రయిస్తాం
## మైదుకూరు టీడీపీ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్



కమలాపురం, నవంబరు 29, ప్రభాతవార్త:

చాపాడు మండలంలోని వెదురూరు ఇసుక రీచ్ పేరుతో కమలాపురం మండలం సంబటూరు, విభరాపురం, గంగవరం రెవెన్యూ గ్రామాల పరిధిలో దాదాపు సంవత్సరం నుంచి హిటాచీ యంత్రాలతో పగలూ, రాత్రి తేడా లేకుండా వందలాది భారీ వాహనాల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సంబంధిత అధికారులు, రెవెన్యూ, కలెక్టరుకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా చర్యలు తతీసుకోలేదని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా గత మూడేళ్లుగా వెదురూరు ఇసుక రీచ్‌లో అక్రమంగా ఇసుకను తరలించారని, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోతే కోర్టును ఆశ్రయిస్తామన్నారు. ప్రశ్నించిన రైతులను బెదిరించి అడ్డగోలుగా ఇసుక తవ్వారని మైదుకూరు టీడీపీ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆరోపించారు.

# సన్నబియ్యంలో...ప్లాస్టిక్ బియ్యం కల్తి
## మోసపోతున్న వినియోగదారులు

'వార్తకు స్పందన'

పీలేరు, నవంబర్ 29 ప్రభాతవార్త :

సన్నబియ్యంలో కల్తీ..కల్తీ సన్నబియ్యంలో ప్లాస్టిక్ బియ్యాని కల్తి చేసి అమ్ముతున్నారని పీలేరులోని ఓ మహిళ కొనుగోల చేసి సన్నబియ్యంలో ప్లాస్టిక్ బియ్యం వచ్చినట్లు రుజువు చేసింది. రెండు రోజుల క్రితం న్నబియ్యం..సున్నగా మోసం అన్న వార్త పత్రికలో ప్రచురితమైన విషయం పాఠకులకు తెలిసిందే. అయితే రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని పాలిష్ చేసి పలు ప్రాంతాల్లో, సంచుల్లో మిక్సింగ్ చేస్తూ కుట్టివేస్తున్నారని ఆరోపణలు వున్నాయి. వివిధ కంపెనీల పేరిట ముద్రతో ప్యాక్ చేసి విక్రయిస్తున్నారు. అవి కూడా తూకాలు 25కేజీల ప్యాకట్ ధర తీసుకొంటూ అందులో 24కేజీల బియ్యం విక్రయిస్తున్నారు. ఇటీవల 26కిలోలు ప్యాకెట్లు వస్తున్నాయి. రెవెన్యూ అధికారులు, డిటిలు, ఇందుకు సంబంధించిన ట్యాక్స్ అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదన్న విమర్శలు జోరందుకొన్నాయి. పీలేరులోని పలు బియ్యపు దుకాణాలను వార్తకు స్పందించిన అధికారులు దాడులు నిర్వహించారు. ముఖ్యంగా ఆర్టీసి బస్టాండు వద్ద, మెయిన్‌రోడ్డు, పాత బస్టాండుల్లో అధికంగా ఉన్నాయి. బియ్యపు వ్యాపారులు నెంబర్ వన్ క్వాలిటీ బియ్యం పేరుతో ప్రజలను మోసపుచ్చుతున్నారు. వేలాది రుపాయలు వెచ్చించి కొన్న ఫలితం లేకుండా పోతుండడంతో విక్రయదారులు నష్టపోతున్నారు. ఇటీవల స్థానిక మహిళ ఒక్క సన్నబియ్యం కనుగోలు చేసింది. అయితే ఒక్క కిలో బియ్యంలోనే దాదాపు 250గ్రాముల ప్లాస్లిక్ బియ్యం ఏరి చూపించింది మహిళ ఆశ్చర్యంకు గురైంది. బ్రాండ్లు బుల్లెట్ కంపెనీ, తాజ్‌మహాల్, బెల్‌గుర్తు, హెచ్‌ఎంటిలు, గోపాల్, గోపిక, నంద్యాల బియ్యం, ఆఫిల్, గోవర్ధన్, హంస వీటిల్లో జిలకర మసూర వంటి రకాలు అధికంగా విక్రయిస్తున్నాతప్పా ఆరోగ్యంపై శ్రద్ద పెట్టడం లేదని ఆ మహిళ ఆవేదన వ్యక ం చేస్తోంది. రూ.1300లు పెట్టి బియ్యం కొనుగోలు చేస్తే ఇలా అన్నాయంకు పాల్పడుతారా అంటూ దుయ్యపట్టింది. ఏది ఏమైనా ఇలాంటి మోసగాళ్ళపై సంబంధిత అధికారులు తలొగ్గకుండా నిక్కచ్చిగా వారి పనులు వారుచేసి చూపించాల్సిందిగా వినియోగదారులు కోరుతున్నారు.



సన్నబియ్యంలో ఏరివేసి ప్లాస్టిక్ బియ్యం చూపుతున్న మహిళ

# 25 ఎర్రచందనం దుంగలు స్వాధీనం
## ఆరుగురు స్మగ్లర్లు అరెస్ట్

IVలో



## త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంధముల ప్రచారం

పీలేరు, నవంబరు 29 ప్రభాతవార్త:



ఆదిలో భారతదేశం నందు ఆత్మ జ్ఞానం కలవారని ఇందువలని , ప్రపంచ జ్ఞానం కలవారు ఇంగిత జ్ఞానం కలవారని చెప్పేవారు, అందుకే ఇతర దేశాలు మన దేశాన్ని ఇందుత్వమును బోధించు దేశంగా ఇందు దేశమని పిలిచారు. భారతదేశం నుంచి ఇతర దేశమునకు ఆత్మజ్ఞానం ప్రాకినందున ప్రపంచమంతా ఇందువులే ఉండేవారు ఇందు అనే పదము మతానికి సంబంధించిందని గుర్తు పెట్టుకోవాలి అంటే పూర్వం ప్రపంచమంతా జ్ఞానులే ఉండేవారు అని అర్థం. త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంథాలు చదివి స్వామివారి ప్రసంగాలు విని ఆత్మజ్ఞానాన్ని తెలుసుకుని మన భారత దేశానికి పూర్వ వైభవం తేవాలనే ఉద్దేశ్యంతో త్రైత సిద్ధాంతం ఇందూ జ్ఞానవేదిక-ప్రభోద సేవా సమితి పీలేరు కమిటీ అధ్యక్షులు సభ్యులు రామకష్ణ, అనూష, అనంతలక్ష్మి, మానస, భాను పీలేరు మండలంలోని కుమ్మరపల్లె గ్రామంలో ఇందూ ధర్మ ప్రచారం నిర్వహించడం జరిగింది.

## దళితులపై చిన్నచూపు తగదు

పీలేరు, నవంబరు 29 ప్రభాతవార్త:



బాలంవారిపల్లె పంచాయతీ ఒంటేరు వాండ్ల పల్లె దళితవాడలో సుమారు 8 కుటుంబాలు షెడ్యూల్ క్యాస్టు కులానికి చెందినటువంటి వారు స్థిరనివాసులు అదే గ్రామానికి చెందినటువంటి ఇతర కులాల వారు దళితులని తాగునికి బోరుకాడికి తాగునీరు పట్టకూడదని మీరు ఎట్టితే మీరు అంటరానివారని మైలు పడుతుంది, మీరు దరిద్రులు మాబోరుకాడికి రాకూడదు బోరు మాది అంటున్నా రన్నారు. గతంలో కూడా మాసమస్యలపైన మాల మహానాడు ఐక్యవేదిక ఆధ్వ ర్యంలో తహశీల్దారుకు వినతిపత్రం ఇవ్వడం కూడా జరిగినది కానీ ఇంతవరకు తహశీల్దారు ఎటువంటి న్యాయం చేయలేదు దళితుల సమస్య పట్టని తహశీ ల్దారు గారికి ఎన్నోసార్లు తెలియజేశారు. పీలేరు మండల అధ్యక్షులు కంభం సతీష్‌రెడ్డి జోక్యం చేసుకుని దళితులకు ప్రత్యేకంగా ఎంపీపీ జనరల్ ఫండ్సు ప్రత్యేకంగా దళితులకు తాగునీటి బోరు వేయిస్తామని హామీ ఇచ్చారు. ధర్నాలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నారాయణ, రాయలసీమ రీజి నల్ కన్వీనర్ రామాంజులు, దామోదరం, మల్లికార్జున, బెల్లం పురుషోత్తం, ఆనంద్, నాగరాజు, అమరనాథ్, సుబ్రమణ్యం, మహిళలు పాల్గొన్నారు.

## సీఎం మదనపల్లె పర్యటనను విజయవంతం చేయండి

పీలేరు, నవంబరు 29 ప్రభాతవార్త:



మదనపల్లెకి రానున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయ వంతం చేయాలని రాష్ట్రగహనిర్మాణశాఖ కార్పోరేషన్ డైరెక్టర్ కారపాకుల భాస్కర్ నాయుడు అన్నారు. సీఎం మదనపల్లె పర్యటన సంధర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించడానికి నేరుగా లబ్దిదారులతో మమేకం అవడానికి మదనపల్లెకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రానున్నారని తెలిపారు. పేదల ఆర్థిక స్వాలంబనకు మరో 30 సంవత్సరాలు సీఎంగానే కినసాగాలని అన్నారు. సీఎం పర్యటనను విజయవంతం చేయాలని వైఎస్సార్ కుటుంబ సభ్యులను విద్యార్తులు వారి తల్లిదండ్రులను కోరారు.

## విశేషాలంకరణలో శ్రీసుబ్రమణ్యస్వామివారు

వాల్మీకిపురం, నవంబరు 29 ప్రభాతవార్త:



స్థానిక కోనేటివీధిలో వెలసిన శ్రీలక్ష్మీ కామేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం శ్రీసుబ్రమణ్యస్వామివారి షష్టి పర్వదినాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయంలోని శ్రీసుబ్రమణ్యస్వామి వారికి మంగళవారం ఉదయం సుప్ర భాతసేవతో కార్యక్రమాలు ప్రారంభమై తదుపరి జలాభిషేకం, క్షీరాభిషేకం, పంచామతాభిషేకం, గణపతిహోమం, శాంతిహోమం కార్యక్రమాలను వేదపండితుల మంత్రోచ్చారణల మద్య వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వారికి చేసిన విశేషాలంకరణ భక్తులకు ఆకట్టుకుంది. కార క్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గోనవరం శీనాస్వామి పాల్గొన్నారు.

## ఇష్టంగా రాణిస్తే విజయం సొంతం

వాల్మీకిపురం, నవంబరు 29 ప్రభాతవార్త:



జగనన్న క్రీడా సంబరాలలో భాగంగా వాల్మీకిపురం జీవీఎస్ సీఎస్ క్రికెట్ క్రీడా మైదానంలో అన్నమయ్య జిల్లా క్రికెట్ టోర్నమెంటు పోటీల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం రైల్వేకోడూరు, పీలేరు నియోజకవర్గాల క్రికెట్ జట్లు తలపడ్డాయి. తొలుత టాస్ గెలిచిన రైల్వేకోడూరు క్రికెట్ జట్టు బ్యాటింగ్ ఎంచు కుని రంగంలోకి దిగింది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి94 పరుగులు చేసింది. అనంతరం 95 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ దిగిన పీలేరు జట్టు కేవలం 10.3 ఓవర్లలోనే 2 వికెట్ల నష్టానికి 95 పరుగులు చేసి విజయం సొంతం చేసకుని నేరుగా ఫైనల్‌కు చేరుకుంది. అంతకు ముందు క్రీడా సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరైన సీఐ సురేష్ మ్యాచ్‌ను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ క్రీడల పట్ల యువత ఇష్టంగా రాణిస్తేనే విజయాలు సునాయాసంగా సొంత మవుతాయన్నారు. పీలేరు జట్టుకు చెందిన దీపన్‌సాయి మ్యాచ్‌లో విశేష ప్రతిభ కనపరిచి 3వికెట్లు తీసి 12 బౌండరీలతో 61 పరుగులు సాధించి మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు సొంతం చేసు కున్నాడు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా క్రికెట్ అసోసియేషన్ కోచ్ సునీల్ కుమార్, పీలేరు అసోసియేషన్ ఇన్‌చార్జి చంద్రమౌళి, పీడీలు రెడ్డి, కిరణ్, గోపి, నరేంద్ర, నాగరాజు క్రీడాకారులు పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి

కురబలకోట, నవంబరు 29 ప్రభాతవార్త:



మదనపల్లెలో బుధవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించే విద్యాదీవెన కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఎంపీపీ దస్తగిరి సాబ్, జడ్పీటీసీ జ్యోతి, మండల ప్రత్యేక ఆహ్వానితులు చంద్రశేఖర్ రెడ్డిలు పిలుపు నిచ్చారు. మంగళవారం వారు వైసీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అధిక సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రజలు కార్యకర్తలు సమావేశానికి విచ్చేసి విజయవంతం అయ్యేలా కషి చేయాలని కోరారు. బుధవారం ఉదయం మండలంలోని అన్ని గ్రామాలకు ఉచిత బస్సు సర్వీసులను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో సర్పంచిలు ఆర్‌కే కష్ణారెడ్డి, సోమిరెడ్డి, నాగరత్న ఈశ్వర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ డీఆర్ ఉమాపతిరెడ్డి, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం సమక్షంలో వైకాపాలో చేరనున్న మాజీ ఎమ్మెల్సీ

మదనపల్లె, నవంబర్ 29 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో మాజీ ఎమ్మెల్సీ బండి నరేష్‌కుమార్‌రెడ్డి బుధవారం వైకాపా తీర్థం పుచ్చుకోనున్నారు. నరేష్‌కుమార్‌రెడ్డి చేరిక కోసం ఇప్పటికే ఎంపి మిథున్‌రెడ్డి చర్చలు జరపడం జరిగింది. గతంలో నరేష్‌కుమార్‌రెడ్డి కార్మిక నాయకునిగా, మున్సిపల్ ఛైర్మెన్‌గా, మాజీ ఎమ్మెల్సీగా పదవులు అలంకరించారు. ఈయన చేరికతో వైకాపా పార్టీ మరింత బలోపేతం కాగలదని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. నరేష్‌కుమార్‌రెడ్డి అనుచర వర్గంతో సిఎం వద్ద పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

### కౌన్సిల్‌మీట్‌లో ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి

మదనపల్లె, నవంబర్ 29 ప్రభాతవార్త :



ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కౌన్సిలర్లు అందరూ కృషి చేయాలని ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. మంగళవారం కౌన్సిల్ హాలులో కౌన్సిల్ అత్యవసం సమావేశం ఛైర్ పర్సన్ అధ్యక్ష తన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. వార్డుల్లో ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరగుతుందన్నారు. పారిశుధ్యం, తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అజెండాలో పేర్కొన్న అంశాలను కౌన్సిల్‌ల్లో ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, కమీషనర్ ప్రమీళ, కౌన్సిలర్లు ఎస్‌వి.రమణ, డిష్ రామక్రిష్ణారెడ్డి, రామిశెట్టి శివయ్య, మేస్త్రీ శ్రీనివాసులు,ఖాజా, ఆర్‌వి.శివారెడ్డి, ఆర్‌ఓ పల్లవి, ఆర్‌లు రెడ్డిమస్తాన్, నాగరాజు, ఏఈలు పాల్గొన్నారు.

## సిఎం సభకు వైద్యబృందం సిద్ధం

మదనపల్లెక్రైం, నవంబర్ 29 ప్రభాతవార్త :



ముఖ్యమ ంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం మదనపల్లె పర్యటనకు రానున్న నేపథ్యంలో వైద్యబృందం సమాయత్తం అయ్యారు. ఒక్కో టీమ్‌కు పదిమంది వైద్యబృందం చొప్పున రెండు టీములును ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా డిసిహెచ్‌ఎస్ డాకటర్ చంద్రశేఖర్, జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ ఆంజినేయులు తెలిపారు. మంగళవారం సిఎం సభకు ఏర్పాటు చేసిన అంబులెన్స్‌ను తనిఖీ చేశారు. అందులో వైద్య అందించేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వైద్యసిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. అవసరమైన రోగులకు అన్ని సదుపాయాలను ఏర్పాటు చేశామన్నారు. ఆక్సిజన్, వెంటిలేటర్ ఏసితో పాటు తదితర అన్ని వసతులు కల్పించినట్లు డిసిహెచ్‌ఎస్, మెడికల్ సూపరిండెంట్‌లు స్పష్టం చేశారు. సత్వర వైద్య అందించేందుకు అవసరైమన జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

## యువతి ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, నవంబర్ 29 ప్రభాతవార్త :

తల్లిదండ్రులు మందలించడంతో యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం బి.కొత్తకోట మండలంలో చోటు చేసుకొంది. బాధితురాలి కథనం మేరకు నాయనవారిపల్లెకు చెందిన మంజునాథ కుమార్తె పద్మావతి(18) ఇంటిలో సక్రమంగా పనులు చేసుకోకపోవడంతో తల్లిదండ్రులు మందలించారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన పద్మావతి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబసభ్యులు బాధితురాలిని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు.

## కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలు

మదనపల్లెక్రైం, నవంబర్ 29 ప్రభాతవార్త :

కారు ఢీ కొన్న ఘటనలో ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటన మంగళవారం పిటిఎం మండలంలో చోటు చేసుకొంది. మద్దయ్యగారిపల్లె పంచాయితీ పులగంటివారిపల్లెకు చెందిన రమణ(60) బంధువు నగేష్(45)లు ద్విచక్రవాహనంలో పనులపై పిటిఎంకు వెలుతుండగా మార్గమద్యలో చెరువుకట్ట వద్ద ఎదురుగా వచ్చిన కారు వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. వీనిని స్తానికులు 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. పిటిఎం పోలీసులు కేసు విచారణ చేపట్టారు.

## మదనపల్లె 'జనగణమన'జిల్లాగా ప్రకటించాలి

### ముఖ్యమ ంత్రికి జనసేన పార్టీ నాయకులు విన్నపం

మదనపల్లెక్రైం, నవంబర్ 29 ప్రభాతవార్త :

మదనపల్లెకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు వస్తున్న సందర్భంగా మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించలేకపోయినా కనీసం మదనపల్లెను జనగణమన జిల్లాగా ప్రకటించాలని జనసేన పార్టీ నాయకులు మైఫోర్స్ మహేష్ సిఎంకు విన్నవించారు. జగనన్న మదనపల్లె పర్యటనలో భాగంగా స్వాగతం పలుకుతూ సిఎంకు మదనపల్లె జిల్లా ఆకాంక్ష తెలియజేసేలా అందరూ ఇంటిపైన నల్లజెండాలను ప్రదర్శించాలని కోరారు. జనసేన పార్టీ జిల్లా లీగల్‌సెల్ అధ్యక్షుడు అమరనారాయణ, మల్లిక, రూప, శోభ, నరేష్, అయాజ్, నాగేంద్ర, హర్ష పాల్గొన్నారు.

## సిఎం సభను విజయవంతం చేయండి

రామసముద్రం, నవంబర్ 29 ప్రభాతవార్త :



నేడు మదనల్లెలో జరిగే సిఎం సభను విజయ వంతం చేయాలని ఎంపిపి కుసుమకుమారి తెలిపారు. సభకు ముఖ్య మంత్రితో పాటు రాష్ట్ర ఇందన అటవీ భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి, ఎమెమల్యే నవాజ్‌బాషా ఆదేశాల ప్రకారం సిఎంను వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. మండల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కార్యక్రమంలో పాల్గొని సభను జయప్రదం చేయాలని ఎంపిపి కుసుమ కుమారి తెలిపారు.

## జిఎం కోసం ఎదురు చూసిన ప్రజా ప్రతినిధులు

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 29 ప్రభాతవార్త



రైవ్వే సమస్యల పరిష్కారం కోసం అనేకమంది రైల్వే జనరల్ మేనేజర్ అనిల కుమార్‌జైన్ కోసం వినతిపత్రాలు ఇచ్చేందుకు రైల్వేకోడూరు రైల్వేస్టేషన్‌కు చేరుకొన్నారు. ముందుగా రైల్వేశాఖ ఇచ్చిన టైంటేబుల్ మేరకు రైల్వేకోడూరులో ఆయన రైలు ఆగుతుందని అనేకమంది అన్నివర్గాల నాయకులు ఎదురు చూశారు. అయితే అందరిని నిరుత్సాహపరిచి రైలు ఆగకుండా వెళ్లిపోవడం గమనార్హం. రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అందజేసిన వినతి పత్రాలను జిఎం ఇంటిలేజెంట్ ముందుగా సమాచారం ఇచ్చి అనుమతి తీసుకోవడం జరిగిందని నందలూరుకు చెందిన మేజర్ పంచాయతి సర్పంచ్ జంబు సూర్యనారాయణ తెలిపారు. రెకమెండేషన్ లెటర్లను అందించేందుకు వందలాదిమంది పార్టీ కార్యకర్తలతో స్థానిక రైల్వే కోడూరు రైల్వేస్టేషన్‌కు రాగా ఎటువంటి చలనం లేకుండా గ్రీన్‌సిగ్నల్ వేసుకొని రైల్వే జిఎం రైలు ఒక్కసారిగా రేణిగుంటకు వెళ్లిపోవడంతో ప్రజలు అవాక్కయ్యారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, నవైసిపి నాయకులు అన్వర్‌బాషా, ఎస్.సలాం, కరిముల్లా, సర్పంచ్‌లు దార్ల చంద్రశేఖర్, గోపి, నాయిని హరిక్రిష్ణారెడ్డి, మల్లు క్రిష్ణారెడ్డి, రాఘవరెడ్డి, మహేష్, కొప్పల శంకరయ్య పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు జిల్లా ప్రధాన కార్యదర్శికి ఘన సన్మానం

నందలూరు, నవంబరు 29 ప్రభాతవార్త



నందలూరు మండలంలోని టంగుటూరు గ్రామ సర్పంచ్ మైనుద్దీన్, ముస్లిం యువకులతో కలిసి వక్ఫ్‌బోర్డు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సయ్యద్ అమీర్‌కు శాలువ, గజ్రతో సత్కరించారు. పదవి రావడానికి కృషి చేసిన రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, నందలూరు ఎంపిపి మేడా విజయ భాస్కర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తాజుద్దీన్, తోఫీద్, అలీ, యూనిస్, బాబ్జి, షాదిక్, నాగార్జున, నవీన్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## భూరీసర్వేతో రైతుల సమస్యలు పరిష్కారం - రాచమల్లు

రాజుపాళెం, నవంబరు29,ప్రభాతవార్త.



భూరీసర్వేతో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని, పొలం సమస్యలతో గొడవలతో సతమతమైతున్న రైతన్నలకు మనశాంతి కల్గుతుందని, తాసిల్దార్ కార్యాలయాలచుట్టూ తిరిగే పనిఉండదని మన ముఖ్యమంత్రి వైయస్ జగనన్న గుర్తించి వంద ఏండ్లనాటి బ్రిటీషు పాలనలోని భూముల సర్వేను నేడు భూరీసర్వే చేయించటం అందరు మెచ్చే కార్యక్రమం అని స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల ఉపాధ్యక్షులు యస్.ఏ.నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్యసమావేవంనకు ముఖ్యఅథిదిగా హాజరైన ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ గతపాలకుల పరిపాలనకు నేటి జగనన్న పాలనకు నిజాయితీగా పోల్చుకొని చూడాలని నాడు అధ్వానం,నేడు ఆదర్శం గా అన్నిశాఖల్లో ప్రక్షాళన జరిగి అందరు మెచ్చేవిద ంగా పాలన ముందుకు సాగుతున్నదని, ప్రజాప్రతినిధులు,అధికారులు చేసినవి,చేస్తునవి ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యురాలు జీరెడ్డి అంజనీకుమారి, తాసిల్దార్ ఇంద్రాణీ,యంపిడిఓ సయ్యద్‌హుస్సీనా,మండల ఉపాధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, యంపిటిసి సభ్యులు,సర్పంచ్‌లు,అన్నిశాఖల అధికారులు పాల్గోన్నారు.

## దళితుల స్మశానవాటికకు స్థలం చూపించడంలో రెవెన్యూ అధికారులు వివక్ష

### -దళిత హక్కుల పోరాట సమితి

చిన్నమండెం.నవంబర్ 29 ప్రభాతవార్త



దళితులకు స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించడంలో చిన్నమండెం మండల రెవెన్యూ అధికారులు వివక్ష ప్రదర్శిస్తున్నారని, జిల్లా అధికార యంత్రాంగం జోక్యం చేసుకుని దళితులకు అనుకూలంగా ఉన్న సర్వే నంబర్ 228/1 నందు కేటాయించడానికి తగు చర్యలు తీసుకోవాలని, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మండ్యం సుధీర్‌కుమార్ డిమాండ్ చేశారు. బోనమల దళితవాడకు చెందిన ప్రజలతో గ్రామానికి దగ్గరలో అగ్రవర్ణాల చేతిలో అన్యాక్రాంతానికి గురై ఉన్న ప్రభుత్వ భూములను ఆయన పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం బోనమలలో 30 దళిత కుటుంబాలు నివాసం ఉంటున్నాయని అన్నారు. తరతరాలుగా వీరికి స్మశానవాటిక లేకపోవడంతో చనిపోయిన వారిని గ్రామానికి సుదూర ప్రాంతంలో ఉన్న వారి వారి సొంత పొలాలలో పూడ్చుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ఇప్పటికే దళితవాడకు స్మశాన వాటికకు స్థలాన్ని మంజూరు చేయాలని కోరినప్పటికి విఆర్‌వో స్పందించలేదన్నారు. లేని పక్షంలో దళితులతో కలిసి గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి చిన్నమండెం మండల అధ్యక్ష, కార్యదర్శులు పండరయ్య, రెడ్డిసుధాకర్‌లతో పాటు బోనమల దళితవాడ ప్రజలు పాల్గొన్నారు.

## రైల్వే జనరల్ మేనేజరును కలిసిన అఖిలపక్ష నేతలు

### - కొండాపురంలో ప్యాసింజర్ రైలును ఆపాలని వినతి

కొండాపురం, నవంబరు 29, ప్రభాతవార్త :

రైల్వే జనరల్ మేనేజరు అజయ్‌జైన్‌ను మంగళవారం కొండాపురం రైల్వేస్టేషన్‌కు వచ్చిన సందర్భంగా మండలంలోని అఖిలపక్ష నేతలు కలిశారు. కొండాపురం రైల్వేస్టేషన్‌లో ప్యాసింజర్ రైలును ఆపాలని ఆయనకు వినతిపత్రం సమర్పించారు. బ్రిటీష్ కాలం నుండి కొండాపురంలో రైళ్లు ఆగుతున్నాయని, కొవిడ్ కారణంగా రెండేళ్ల నుండి ప్యాసింజర్ రైలు ఆపాడం లేదని, ప్రస్తుతం ఆపాలని కోరారు. కొండాపురం రైల్వేస్టేషన్‌కు సంబంధించి సుమారు మూడు మండలాల్లోని గ్రామాల ప్రజలు ఇక్కడ నుండి ప్రయాణం సాగిస్తున్నారని, పేద ప్రజలకు చాలా సౌకర్యంగా ఉందని, ఇక్కడ ఆగకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయనకు తెలిపారు. అలాగే గతంలో చాలా సార్లు మీ దృష్టికి తీసుకువచ్చామని, ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదని వారు తెలిపారు. వందలాది మంది ప్రజలు రైల్వేస్టేషన్‌కు చేరుకుని ఆయనను కలిసేందుకు వచ్చారు. గతంలో మాదిరి అన్నిరైళ్లు ఆగాలని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతానికి ఒక రైలు ఆపుతామని ఆయన తెలిపారు. అది ఎప్పటి నుండి ఆపుతారోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇక్కడ ఆగే రైళ్లకు ఎక్కువ టికెట్లు అమ్ముడుపోవడం లేదని, అందుకే ఆపడం లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్‌ఆర్‌సీపీ కన్వీనరు నిరంజన్‌రెడ్డి, కొండాపురం పట్టణ అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, తెలుగుదేశం జమ్మలమడుగు ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, శివనారాయణరెడ్డి, సీపీఐ నాయకులు మనోహర్‌బాబు, అన్నిపార్టీల నాయకులు, సర్పంచులు, మండల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జగ్గిరెడ్డి పాదయాత్రకు మేడా, ఆకేపాటి సంఘీభావం

రాజంపేట అర్బన్, నవంబరు 29 ప్రభాతవార్త



వైకాపా పార్టీ 30 ఏళ్లపాటు అధికారంలో కొనసాగాలన్న ముఖ్యమంత్రి జగన్ ఆకాంక్షను నిజం చేయాలని శ్రీశైలానికి పాదయాత్ర చేస్తున్న ప్రభుత్వవిప్ పీర్ల జగ్గిరెడ్డి పాదయాత్రకు ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు సంఘీభావం ప్రకటించారు. పాదయాత్ర చేస్తున్న అంబేద్కర్ జిల్లా కొత్తపేట శాసనసభ్యులు జగ్గిరెడ్డిని ఆకేపాటి, మేడా సన్మానించారు. ఆయనతో పాటు కొద్దిసేపు పాదయాత్రలో పాల్గొన్నారు. రాజంపేట నియోజకవర ంలోకి ప్రవేశించిన వెంటనే రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మందరం వేణుగోపాల్‌రెడ్డి, మార్కెట్‌కమిటి వైస్ ఛైర్మన్ పోలి సుబ్బారెడ్డి, న్యాయవాది నాగా సుధాకర్‌రెడ్డి, నందలూరు మండలాధ్యక్షుడు మేడా విజయభాస్కర్‌రెడ్డి, పృధ్వీకర్‌రెడ్డి, నాగా పిచ్చిరెడ్డి, పోలి మురళి, జడ్‌పి మాజీ వైస్‌ఛైర్మన్ ఇరగంరెడ్డి వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సురేష్‌నాయుడు కుటుంబానికి అండగా నిలుస్తాం

### సమగ్ర విచారణ చేసి నిందితులపై కేసు నమోదు చేయాలి : టిడిపి నేత గంటా నరహరి

రాజంపేట అర్బన్, నవంబరు 29 ప్రభాతవార్త



బ్రాహ్మణపల్లెలో సురేష్‌నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి నేత గంటా నరహరి

తెలుగుదేశంపార్టీ బ్రాహ్మణపల్లె బూత్ కన్వీనర్ శవన సురేష్‌నాయుడు మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని, పోలీసులు సమగ్ర విచారణ నిర్వహించి నిందితులపై కఠినచర్యలు తీసుకోవాలని తెలుగుదేశంపార్టీ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ నేత గంటా నరహరి కోరారు. మంగళవారం బ్రాహ్మణపల్లెలో సురేష్‌నాయుడు కుటుంబ సభ్యులను నరహరి పరామర్శించారు. సురేష్ తల్లికి తనవంతు సాయంగా లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. పార్టీ మీకు అండగా నిలుస్తుందని సురేష్ తల్లి నిర్మలమ్మకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురేష్ మృతిపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్న విషయాలపై పోలీసులు నిష్పాక్షిక విచారణ చేయాలని కోరారు. అనుమానితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నేతలు అద్దేపల్లె ప్రతాప్‌రాజు, గన్నే సుబ్బనరసయ్యనాయుడు, ఇడిమడకల కుమార్, పలువురు తెలుగుదేశంపార్టీ నేతలు పాల్గొన్నారు.

## పాదయాత్రను జయప్రదం చేయండి: కట్టాయానాదయ్య

ఒంటిమిట్ట, నవంబర్29, ప్రబాతవార్త:

కరువు వలసలు ఆత్మహత్యల విముక్తికై కడపఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం సిపిఐ రాష్టకార్యదర్శిరామకృష్ణ చేపట్టిన పాదయత్రను జయప్రదం చేయాలని రైతుసంఘం నాయకుడుకట్టాయానాదయ్య తెలిపారు. మంగళవారం ఆయన ఒంటిమిట్టలో గోడ పత్రాలను విడుదల చేశారు.డిసెంబర్9నుంచి 13 వతేదీ వరకుకన్నేతీర్థం నుంచి కలెక్టరేట్ వరకు చేపట్టిన పాదయాత్రలో జిల్లా అభివృద్ధి కోరుకునేప్రతి ఒక్కరూపాల్గోన్నాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలకొండమ్మ, సుబ్బరాయుడు, సుబ్బారెడ్డి,సుబ్బయ్య తదితరుపాల్గోన్నారు.

## వికేంద్రీకరణలోనే అభివృద్ధి - కడపలో భారీ ర్యాలీ

కడప కార్పొరేషన్, నవంబరు 28, ప్రభాతవార్త:



అభివృద్ధి ఒకే చోట కేంద్రీకృతం కాకుండా వికేంద్రీకరణ జరగాలని కడప నగర డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, వైకాపా విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య రెడ్డిలు అభిప్రాయపడ్డారు. కడప నగరంలో వైకాపా విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు పసుపులేటి సాయిదత్త ఆధ్వర్యంలో సుమారు 700 మంది యువత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రాజధానులతోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కడప నగర అధ్యక్షులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు తుమ్మలకుంట శివశంకర్, షఫీ, బంగారు నాగయ్య, తోట కృష్ణ, పసుపులేటి మనోజ్, గురుప్రసాద్, విద్యార్థి నాయకులు కార్తీక్, సాయి, శివ, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కస్తూరిభా గాంధీ బాలికల కార్యాలయాన్ని తనిఖీ చేసిన చిత్తా విజయప్రతాప్‌రెడ్డి

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 29ప్రభాతవార్త:



పోరుమామిళ్ళ మండలం కస్తూరిభా గాంధీ బాలికల కార్యాలయంను మంగళవారం రాష్ట్ర ఆహార ఛైర్మెన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి తనిఖీ చేశారు. అక్కడి శానిటేషన్ పరిస్థితులను, భోజనం వండే పరిస్థితులను, స్టోర్ రూమ్‌ను అన్నింటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగావిద్యార్థుల ఆరోగ్యరీత్యా చక్కటి మెనూ ద్వారా ప్రదానోపాధ్యాయులు వారి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అందరికీ రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే బియ్యంలో ఫోర్ట్ ఫైడ్ రైస్ కలవడం వల్ల విద్యార్థుల్లో ఐరన్, బి.విటమిన్ లోపాలను అధిగమించవచ్చన్నారు. విద్యాలయంలో అన్ని పరిశీలించి అక్కడ కార్యక్రమాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. చిత్తా విజయప్రతాప్‌రెడ్డి సతీమణి సునందరెడ్డి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు.

## పోతురెడ్డి నాగార్జునరెడ్డిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నాయకులు

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 29ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్‌మెంట్ సలహాదారులుగా పోతురెడ్డి నాగార్జునరెడ్డిని నయమించిన సందర్భంగా విజయవాడలోని నాగార్జునరెడ్డి స్వగృహంలో పోరుమామిళ్ళ వైఎస్సార్ సిపి నాయకులు, జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణరెడ్డి పూలమాల వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ నెంబర్ అల్లా, పోరుమామిళ్ళ పంచాయతీ ఉపసర్పంచ్ రాళ్లపల్లి రవి, వైఎస్సార్ సిపి నాయకులు తదతరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరభద్రాలయంలో సుబ్రమణ్య షష్టి పూజలు

రాయచోటి రూరల్, నవంబర్ 29ప్రభాతవార్త:

దక్షిణ కాశిగా పేరుగాంచిన రాయచోటి పట్ట ణంలోని వీరభద్రాలయంలో మంగళవారం సుబ్ర మణ్యం షష్టి సందర్భంగా ఆలయంలోని సుబ్రమ ణ్యేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్ పర్సన్ పోలంరెడ్డి విజయ, ఆలయ ఈవో డి.వి. రమణారెడ్డిల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్య, కృష్ణయ్య స్వాముల పర్యవేక్షణలో వేదమంత్రాల మధ్య శ్రీ సుబ్రమణ్య స్వామికి ప్రత్యేక అలంకరణతో పాటు సంయుక్త అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. సుబ్రమణ్యం షష్టిని పురస్కరించుకొని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సుబ్రమణ్యం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. సుబ్రమణ్యం షష్టి సందర్భంగా వీరభద్ర ఆలయానికి వచ్చిన భక్తుల సౌకర్యార్థం రాయచోటి పట్టణానికి చెందిన దాతలు చంద్రమోహన్, పుష్పలత దంపతులు అన్నదానం చేశారు.

## 1వ తేదీన మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం

చిన్నమండెం.నవంబర్ 29 ప్రభాతవార్త

మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం డిసెంబర్ 1న మండల అధ్యక్షురాలు సుధామాధురి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపిడివో దివ్య తెలిపారు. ఈ సమావేశానికి జెడ్‌పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు హాజరుకావాలన్నారు. అలాగే అన్ని శాఖలకు చెందిన అధికారులు పూర్తి సమాచారంతో ఉదయం 11 గంటలకు జరుగు మండల సమావేశానికి తప్పక హాజరుకావాలని ఆమె తెలిపారు.

## లింగ వివక్షత నిర్మూళిన కొసం ప్రతి ఒక్కరూ సహకరించాలి : ఏపిఎమ్

గోపవరం,నవంబర్ 29 ప్రభాతవార్త;



లింగ వివక్షత నిర్మూళన కొసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏపిఎమ్ శివప్రసాద్ అన్నారు. స్దానిక మండల కాప్లెక్స్‌లోని స్త్రి శక్తి భవనంలో మంగళవారం లింగ వివక్షతకు ముగింపు విషయమై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించరు.ఈ సందర్భంగా ఏపిఎమ్ శివప్రసాద్ మాట్లాడుతూ సమాజాభివృద్ధికి లింగ వివక్షత ఇబ్బందిగా మారిందన్నారు.ఈ మేరకు లింగ వివక్షత నిర్మూళకోసం ఇప్పటికే పలు రకాలైన కార్యక్రమాలను చేపట్టామన్నారు.ఈ కార్యక్రమానికి మండలం లోని ఉన్నతాదికారుల ప్రొత్సహం కూడా లబించిందన్నారు.కార్యక్రమంలో బాగంగా లింగ వివక్షత నిర్మూళకోసం ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం

రాయచోటి.నవంబర్ 29 ప్రభాతవార్త



రాయచోటి పట్టణంలోని గర్భిణీ స్త్రీకి రక్తం అవసరంకాగా లయన్స్‌క్లబ్ టౌన్ ఉపాధ్యక్షులు హరీష్ చంద్రను సంప్రదించగా తన స్నేహితుడు అనిల్‌కుమార్ ద్వారా దీప బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేయడం జరి గింది. ఈ సందర్భంగా దీప బ్లడ్ బ్యాంక్ ఛైర్మన్ మల్లిఖార్జునరెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి రక్తం అందజేయడం అంటే ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు షేక్.మహమ్మద్ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ద్వారా పేద వారికి ఉపదలో ఉన్నవారికి తమ వంతు సహాయసహకారాలు అన్ని వేళలా ఉంటాయని పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒక సారి యువతీ యువకులు స్వచ్చందగా వచ్చి రక్తదానం చేయాలని బ్లడ్‌బ్యాంక్ ఛైర్మన్ మల్లిఖార్జునరెడ్డి, ప్రజలకు పిలుపునిచ్చారు.

## రాష్ట్ర రోడ్లు భవనాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా గుల్జార్‌బాషా ప్రమాణస్వీకారం

రాజంపేట అర్బన్, నవంబరు 29 ప్రభాతవార్త



గండికోట గుల్జార్‌బాషాను సన్మానిస్తున్న ఆర్ అండ్ బి మంత్రి దాడిశెట్టి రాజా

రాష్ట్ర రోడ్లు భవనాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా రాజంపేటకు చెందిన మైనార్టీ నేత గండికోట గుల్జార్‌బాషా మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర రోడ్ల భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా సమక్షంలో ఆర్‌డిసి డైరెక్టర్‌లందరూ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమణస్వీకారం అనంతరం డైరెక్టర్ గుల్జార్‌బాషాకు మంత్రి దాడిశెట్టి రాజా దుశ్శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ముఖ్యమంత్రి ఆశయ సాధన మేరకు అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా గుల్జార్‌బాషా పేర్కొన్నారు.

# ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

### పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి - వైద్యాధికారి వెంగల్‌రావు

**కాశినాయన, నవంబరు 29 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని వద్దమాను హెల్త్ వెల్‌నెస్ సెంటర్ నందు ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ నందు డెంగ్యూ, మలేరియా, షుగర్, బీపీ, హెచ్‌వివి, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, ఈసీజీ, పక్షవాతం, గుండెకు సంబంధించిన పరీక్షలు అందుబాటులో ఉన్నాయని వైద్యాధికారి వెంగల్‌రావు, సిహెచ్‌వో నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో 14 రకాల పరీక్షలు, 67 రకాల మందులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్క పేషెంట్ ఈ ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌ను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. గర్భవతులకు రక్త పరీక్షలు, బీపి, షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. చిరు వ్యాధులు, జ్వరం, జలుబు, దగ్గు, ఒళ్ల నొప్పులు, చిన్నపాటి దెబ్బలకు, చర్మ వ్యాధులకు వైద్యం అందించి వారికి మందులను అందజేయడం జరిగిందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న బెడెడ్ పేషెంట్లను వారి ఇంటి వద్దనే పరామర్శించడంతో పాటు వారికి ఉన్న వ్యాధులను పరీక్షించినట్లు తెలిపారు. గుండె జబ్బుతో బాధపడుతున్న చెర్ల నారాయణ రెడ్డిని ఇంటి వద్దకే వెళ్ళి చికిత్స అందించినట్లు పేర్కొన్నారు. పేషెంట్లు మందులు ఏ విధంగా వాడాలి, క్రమం తప్పకుండా మందులు వాడకపోతే జరిగే పరిణామాలపై అవగాహన కల్పించారు. 63 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు మరియు ఐదుగురు గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు నిర్వహించి, రక్త హీనత కలిగిన ఇద్దరికి ఐరన్, క్యాల్షియం మాత్రలు అందించినట్లు తెలిపారు. నెలకు రెండు మార్లు 104 వాహనం గ్రామానికి వస్తుందని, ఈ 104 వాహనం సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వద్దమాను గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను పరీక్ష చేసి రక్త హీనత కలిగిన పిల్లలకు ఐరన్ సిరప్ అందించడం జరిగిందన్నారు. అదే విధంగా చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లలకు పెట్టే భోజనం పరిశుభ్రంగా ఉండాలని, పిల్లల పట్ల తల్లిదండ్రులతో పాటు అంగన్వాడీ టీచర్లు కూడా జాగ్రత్త పాటించాలని వైద్యాధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో అబ్జర్వర్ రాఘవరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ పద్మ, సచివాలయ ఏఎన్ఎం మెహరున్నిస, అంగన్వాడీ టీచర్ రమాదేవి, 104 డ్రైవర్ రవి, ఆశా కార్యకర్త లక్ష్మీదేవి, వద్దమాను, సిద్దాయపల్లె, వంకమర్రి, చిన్నాయిపల్లె గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సంకల్పం రిక్షాలు సద్వినియోగం చేసుకోవాలి

**బద్వేలు రూరల్, నవంబరు 29 ప్రభాతవార్త :**



జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా మండలంలో చెత్త సేకరణ రిక్షాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జగనన్న స్వచ్ఛ సంకల్పం రిక్షాలను పారిశుద్ధ్య కార్మికులకు పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీవో రామకృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో 8 ట్రై సైకిళ్ళు పంపిణీ చేయడం జరిగిందని, మంగళవారం 5 సైకిళ్ళను పంపిణీ చేయడం జరిగిందని, అందులో అనంతరాజుపురం 1, తిరువెంగళాపురం 1, కోన సముద్రం 1, పుట్టాయపల్లె, చింతలచెరువు పంచాయతీలకు ఒక్కొక్క ట్రై సైకిల్‌ను పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. గ్రామాలలో ట్రై సైకిళ్ల బ్లూ, గ్రీన్ డస్ట్ బిన్‌లు పంపిణీ చేసినట్లు గ్రామ పంచాయతీలో చెత్తను తరలించే పారిశుద్ధ్య కార్మికులతోటే రిక్షా ఎక్కి పారిశుద్ధ్య కార్యక్రమాలతో మమేకమై స్వచ్ఛ సంకల్పానికి ప్రజలందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వంకెల చిన్న పోలిరెడ్డి, మండల కన్వీనర్ రామసుబ్బా రెడ్డి, ఈవోపీఆర్‌డి భాను ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, పలువురు పంచాయతీ నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వింత వ్యాధితో ఆవు మృతి

**రామాపురం.నవంబర్ 29 ప్రభాతవార్త**



మండలంలోని సరస్వతి పల్లి దళితవాడలో సోమవారం తెల్లవారిజామున వింత వ్యాధులతో ఆవు మృతి చెందినట్లు ఆవు యజమాని చిర నాగులయ్య తెలిపారు. మూడు సంవత్సరాల క్రితం ఒంగోలు జాతికి చెందిన రెండు దూడలును తీసుకుని బిడ్డలు లాగా పెంచుకున్నారని అందులో ఒకదానికి దద్దులు లాగా శరీరం పెరగడం ఒక కాలు పూర్తిగా వాచిపోయి నెల రోజులు పాటు ఎంత ప్రయత్నించినా ఆవును బ్రతికించుకోలేక పోయామని వాపోయారు. ఇటీవలే రెండు ఆవులను లక్ష రూపాయల ధరకు అడిగినా ఇవ్వలేదని ఇంటి బిడ్డలులాగా పెంచుకున్నామని ఏమి రోగము కాని ఆవును బ్రతికించలేక పోయామని తెలిపారు.

# నియోజవక్గంలో సుడిగాలి పర్యటన చేసిన మండిపల్లి

**రాయచోటి టౌన్.నవంబర్ 29 ప్రభాతవార్త**



రాయచోటి నియోజకవర్గంలోని గుంటిమడుగు, కాటిమాయకుంట, లక్కిరెడ్డి పల్లి, గ్రామాలలో మంగళవారం టీడిపి నియోజకవర్గ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. పూలదండలు, వాయిద్యాలు, బాణా సంచాలతో గ్రామస్థులు ఘన స్వావగతం పలికారు. సందర ్భంగా ఆయన పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తూ వారి పరిస్థితులు గురించి అడిగితెలుసుకున్నారు. తర్వాత గుంటిమడుగు నల్లగొండపల్లితో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంక్‌లు, కుళాయిలను ప్రారంభం చేశారు. ఈ సందర్భగా గ్రామస్థులు గ్రామంలోని పలు సమస్యల గురించి ఆయనకు తెలియజేశారు. రాంప్రసాద్‌రెడ్డి బదిలిస్తూ అన్ని వేళలా కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మహేష్‌రెడ్డి, కిరణ్, వెంకటరమణ, జయచంద్రారెడ్డి, మధుసూధన్‌రెడ్డి, బయారెడ్డి, కొల్లురమణ, డీలర్‌రమణ, నాగార్జున రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, రవీంద్ర, గ్రామస్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనం ఢీకొన్న బోలెరో టెంపో

### వ్యక్తికి తీవ్రగాయాలు

**చిన్నమండెం.నవంబర్ 29 ప్రభాతవార్త**



మండలంలోని దేవగుడి పల్లి గ్రామ కస్పాలో రాయచోటి మదనపల్లి ప్రధాన రహదారిలో మంగళవారం ఉదయం ద్విచక్రవాహనం ఢీకొన్న సంఘటనలో గాలి సీను (బాల) అనే వ్యక్తికి తీవ్రగా యాలయ్యాయి. వివరాలలోకి వెళితే రాయచోటి వైపు నుంచి వస్తున్న ఏపి 39 టియు 0343 నంబర్ గల బొలెరో దేవగుడిపల్లి బస్టాప్ వద్ద టీవిఎస్‌లో వెళుతున్న వ్యక్తిని ఢీకొంది. ఈ ప్రమాదం లో సీనుకు కాలు విరిగింది. అతన్ని స్థానికులు 108 సహాయంతో రాయచోటి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# 25 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### ఆరుగురు స్మగ్లర్లు అరెస్ట్

**రైల్వేకోడూరు, నవంబరు 29 ప్రభాతవార్త**



తిరుపతి సమీపంలో కరకంబాడి అటవీ ప్రాంతంలో 25 ఎర్రచందనం దుంగలతో పాటు నలుగురు తమిళనాడు స్మగ్లర్లను టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్ట్ చేశారు. కర్నూలు రేంజి డిఐజి సెంథిల్‌కుమార్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్సు ఎస్‌పి మేడా సుందర్‌రావు ఆదేశాల మేరకు రైల్వేకోడూరు సబ్‌కంట్రోలర్ కృపానంద, అలీబాషా టీమ్ సోమవారం రాత్రి అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టడంతో పాలెంబీట్, తిమ్మినాయుడుపాలెంలో ఎర్రచందనం దుంగలతో తారాస పడిన సందర్భంలో ఎట్టకేలకు స్మగ్లర్లను అరెస్ట్‌చేసి ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకొన్నట్లు వారు తెలిపారు.

# మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

**నందలూరు, నవంబరు 29 ప్రభాతవార్త**



నందలూరు మండలంలోని పాటూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఛైర్మన్ అండ్ జూనియర్ సివిల్‌జడ్జి కె.లత ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి వారి భవిష్యత్తు పాడు చేసుకొంటున్నారని, అంతేగాకుండా మాదకద్రవ్యాలు సేవిస్తే నేరాలను ఆహ్వానిస్తారని తెలియజేశారు. తెలియజేశారు. ప్రతిఒక్క విద్యార్థి చిన్నతనం నుండే వినయం విధేయత కలిగి ఉండాలని ఆమె అన్నారు. మాదకద్రవ రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. మాదకద్రవ్యలను సేవించడం చట్టరీత్యా నేరమని విద్యార్థులకు ఆమె అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిఒక్కరు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తల్లిదండ్రులకు, సమాజానికి మంచిపేరు తీసుకురావాలని అన్నారు. అనంతరం మాదకద్రవ్యాలపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్‌లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిటకే మెరుగైన వైద్యసేవలు

### వైద్యాధికారిని డాక్టర్ సృజన

**నందలూరు, నవంబరు 29 ప్రభాతవార్త**



నందలూరు మండలంలోని నల్లతిమ్మాయపల్లె గ్రామ సచివాలయ పరిధిలో ఫ్యామిలి ఫిజిషియన్ ప్రోగ్రాం ద్వారా వృద్ధులకు బిపి, షుగర్, గర్భిణులకు, పాలిచ్చే తల్లులకు, ఇతర జబ్బులతో వైద్య పరీక్షలు, చికిత్సలు ఇతర సేవలు అందిస్తున్నామని వైద్యాధికారిని డాక్టర్ సృజన తెలిపారు. ఈ కార్యక్రమంలో 104 వైద్యులు సతీష్, ఎంఎల్‌హెచ్‌పి లక్ష్మీ, హెల్త్ అసిస్టెంట్ సుబ్బయ్య, ఎఎన్‌ఎంలు నాగభూషణమ్మ, పద్మావతి, ఆశాలు, 104 సిబ్బంది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి త్రోబాల్ జట్టుకు ఎంపికైన అనూష

**చిట్వేలి, నవంబరు 29 ప్రభాతవార్త**



రాష్ట్రస్థాయి త్రోబాల్ బాలికల జట్టుకు పోలోపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి అండర్-14 విభాగంలో విద్యార్థిని ఎం. అనూష ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఎన్.నిర్మలాదేవి మంగళవారం తెలియజేశారు. ప్రొద్దుటూరులోని అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన ఎంపికల్లో రాష్ట్రస్థాయి త్రోబాల్ జట్టులో పాల్గొనే జిల్లా జట్టుకు అనూష ఎంపిక అయ్యిందని వ్యాయామ ఉపాధ్యాయురాలు చెంగమ్మ అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలుతో కలిసి అనూషను ఉపాధ్యాయులు హరినాథ్, సుజాత, సంజీవప్రసాద్, బాబు, సుబ్రమణ్యంలు అభినందించారు.

# అన్వర్‌బాషను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి.నవంబర్ 29 ప్రభాతవార్త**



లక్కిరెడ్డిపల్లి టౌన్‌కు చెందిన సీనియర్ టీడీపి కార్యకర్త అన్వర్‌బాషను మంగళవారం రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. అన్వర్ భాష కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి ఆయన స్వగహంనకు వెళ్లి ఆయన ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితులు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ సలహామేరకు మందులు తీసుకుని త్వరగా కోలుకోవాలని రమేష్‌రెడ్డి కోరారు. ఈయన వెంట మంజూర్, ముక్తార్, ఖాదర్‌వలి, షఫీ నాయక్, రిజ్వాన, ఫక్రుద్దీన్, ఖాసీం, సర్పంచ్ చంద్రాయుడు, నాగేంద్రరెడ్డి, రవిరెడ్డి, వీరనాగిరెడ్డి, నాగిరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అదనపు రైళ్లు వసతుల కల్పన ఏర్పాటుకు వినతి

**ప్రొద్దుటూరు నవంబర్ 29, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్లో వసతులు కల్పించాలని ప్రొద్దుటూరు నుండి హైదరా బాదుకు ఇతర ప్రాంతాలకు అదనపు రైలు ఏర్పాటు చేయాలని దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌కు సిపిఐ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య జిల్లా కార్యదర్శి జి చంద్ర జిల్లా కార్యవర్గ సభ్యుడు బి రామయ్య పట్టణ కార్యదర్శి పి సుబ్బరాయుడులు కలిసి మంగళ ్వారం విజ్ఞప్తి చేశారు ఈ సంద ర్భంగా జీఎంకు సమస్యలు వివరిస్తూ ప్రొద్దుటూరు నుంచి నంద్యాల డోన్ మీదుగా హైదరాబాద్కు నూతనంగా రైలు నడపాలని కోరారు ప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్లో భోగిల స్టాపింగ్ నంబర్స్ డిస్నే ఏర్పాటు చేయాలని మరుగుదొడ్లు రైళ్ల రాకపోక లను అనౌన్స్మెంట్ విధిగా చేయించాలని త్రాగునీటి వసతి ప్లాట్ ఫామ్‌లో చివరి వరకు విద్యుత్ దీపాల సౌకర్యం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు ధర్మవరం ఎక్స్ప్రెస్ సకాలంలో నడపాలని అలాగే ఇక్కడ ఖాళీ ఉద్యోగాల భర్తీలో స్థానికులకు ప్రాధాన్య తేవాలని వారు ఆయనను కోరారు.

# 102 మంది దాతల సహకారంతో స్వామివారికి వెండి తొడుగు

### స్వామివారి వెండి తొడుగుతో గ్రామోత్సవం : గ్రామోత్సవంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

### ప్రత్యేక అభిషేకాలలో పాల్గొన్న ఉభయదారులు

**బద్వేలు అర్బన్, నవంబరు 29 ప్రభాతవార్త :**



శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో ఉన్నటువంటి నవగ్రహాల వద్ద సుబ్రమణ్యం స్వామి, వినాయకునికి సుమారు 12 కిలోల వెండి తొడుగు విగ్రహాలు సుమారు 102 మంది ఆర్యవైశ్య దాతల సహకారంతో శ్రీ ఆర్యవైశ్య యువజన సంఘం కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. సుమారు 4 కిలోలు సుబ్రమణ్యం స్వామి, వినాయకుని వెండి విగ్రహాన్ని ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు కీ॥శే॥ కొలపర్తి సూర్యనారాయణ గుప్తా, సతీమణి పద్మావతమ్మ కుమారుడు జీవన్ కుమార్, సతీమణి స్వాతి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేయడం పట్ల మంగళవారం ఆర్యవైశ్య వర్తక సంఘం మరియు యువజన సంఘం ఆధ్వర్యంలో మహాలక్ష్మీ అమ్మవారి దేవాలయం వద్ద నుండి ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన 12 కిలోలు వెండి సామాగ్రి సుబ్రమణ్యం స్వామి వెండి విగ్రహం, వెండి తొడుగు, వినాయకుని వెండి తొడుగు, నాగ పడిగెలను వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, బ్యాండు మేళాల మధ్య పలువురు ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో గ్రామోత్సవం ద్వారా అమ్మవారిశాలకు తీసుకువెళ్లారు. సుబ్రమణ్యం స్వామి వెండి విగ్రహ దాత కొలపర్తి జీవన్ కుమార్, సతీమణి స్వాతి, కొలపర్తి బద్రి నారాయణ, సతీమణి భారతి, వారి కోడలు కొలపర్తి అశ్రిత కుటుంబ సభ్యులు స్వామివారి వెండి విగ్రహాన్ని వారి చేతుల మీదుగా తీసుకువెళ్ళి అమ్మవారిశాలలో కమిటీ సభ్యులకు అందజేశారు. గ్రామోత్సవంలో ఎక్కడ ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, యువజన సంఘం అధ్యక్షులు గుబ్బా వెంకట సుబ్బయ్య, సెక్రటరి పైడిమర్రి సుదర్శన్, ట్రెజరర్ గ్రంధి నాగార్జున, జాయింట్ సెక్రటరీలు రాజేష్, పవన్, సొల్లేటి సుబ్బరాజు, తిరువీధి మురళీ కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ ఒలేటి సురేంద్ర కుమార్, చిందుకూరి శివ కుమార్, భూపాలం రాఘవేంద్రరావు, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మీ, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, జిల్లా జనరల్ సెక్రటరి దేవతి లలితతో పాటు పలువురు ప్రత్యేక ఏర్పాట్లు చేసి అంగరంగ వైభవంగా 102 మంది ఉభయదాతలతో అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటి సారిగా ఆర్యవైశ్య యువజన సంఘం వారి ఆధ్వర్యంలో సుమారు 10 లక్షల రూపాయలు విలువ చేసే వెండి సామాగ్రి దాతల సహకారంతో స్వామివారికి ఏర్పాటు చేయడమే కాకుండా పలువురు ఉభయదాతలను అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ప్రసాదాలను అందజేయడం పట్ల పలువురు యువజన సంఘం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దసరాను తలపించే విధంగా గ్రామోత్సవం కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, ప్రముఖ వ్యాపారవేత్త యాదాళ్ళ కృష్ణమూర్తి, కొలిశెట్టి రమేష్, దేవతి వెంకటసుబ్బారావు, పబ్బతి వెంకట సుధామణి, సూరే రేష్మా దేవి, బచ్చు నాగ లక్ష్మీ, పబ్బతి శ్రీదేవి, వసంతలక్ష్మీ, తులసి వెంకట సుబ్బయ్య, మేదాహాళ్ళ భార్గవ్, గొంట్లా సత్యం, ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, పార్ధ, పత్తిరాజాగారి శ్రీనివాసులు, సుజాతతో పాటు పలువురు ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు, యువజన సంఘం, వాసవీ, వనిత క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# మహిళలపై లైంగిక హింసలను అరికట్టాలి

**చిట్వేలి, నవంబరు 29 ప్రభాతవార్త**



సమాజంలో మహిళలపై జరుగుతున్న లైంగిక హింసలను అరికట్టాలని ఐసిడిఎస్ సిడిపిఒ అధికారిని రాజేశ్వరి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మండల మహిళా అధికారులతో, ఐసిడిఎస్ సిబ్బందితో కలిసి ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఐసిడిఎస్ అధికారిని రాజేశ్వరి మాట్లాడుతూ నేడు లింగబేధం లేకుండా స్త్రీలు అన్నిరంగాల్లో పురుషులకు సమానంగా తమ పాత్ర నిర్వహిస్తూ తమ ఖ్యాతిని చాటుతున్నారన్నారు. కానీ అడుగడుగునా స్త్రీలపై లైంగిక హింసలు కొనసాగుతున్నాయని ముఖ్యంగా విధి నిర్వహణలో తాను పనిచేయుచోట ఈ ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. 2013లో ప్రభుత్వం రూపొందించిన మహిళా హింసాత్మక నివారణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. మండల జాతీయ ఉపాది అధికారిని చంద్రకళ మాట్లాడుతూ మహిళలు పనిచేసే చోట ఆమెకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత యాజమానిదే అని గుర్తు చేశారు. ప్రతిచోట మహిళా రక్షణకై ఫిర్యాదు కమిటీలు నిర్వహించి దోషులకు వెంటనే శిక్షలు అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్-1 సూపర్‌వైజర్ నిర్మల, చిట్వేలి-1 సూపర్‌వైజర్ సుధామణి, ఎపిఎం చంద్రకళ, అమరావతి, శారద, గౌరి, స్వర్ణ, అంగన్వాడి వర్కర్లు సుజాత, శాంతమ్మ, శ్రీదేవి, లక్ష్మీకుమారి, అంగన్వాడి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

### - 50 మీటర్ల మేర ఈడ్చుకెళ్లిన లారీ

**ఓబులవారిపల్లె, నవంబరు 29, ప్రభాతవార్త:**



కడప - చెన్నై ప్రధానరహదారి మంగంపేట ఎక్కుడు ప్రదేశంలో చిట్వేలి వెళ్తున్న వెంకట సుబ్బయ్య ద్విచక్ర వాహనాన్ని దాదాపు వంద మీటర్ల పొడవునా శవాన్ని, బైక్‌ను లారీ ఈడ్చుకెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. మృతుడు చిట్వేలి పట్టణానికి చెందినట్లు తెలిపారు. అర్ధరాత్రి 11 గంటలకు ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి శవ పరీక్ష నిమిత్తం రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఎక్కువగా మంగంపేట, రెడ్డిపల్లె కట్ట వరకు తెల్లవారుజామున ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని వీటికి అడ్డుకట్ట వేయకపోతే తీవ్ర నష్టం వాటిల్లుతుందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు హెచ్చరిక బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# డిసెంబర్ 21లోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి

**ముద్దనూరు.నవంబర్ 29 ప్రభాతవార్త**

ముద్దనూరు మండలం, కొత్తపల్లి గ్రామంలోని జగనన్న హౌసింగ్ కాలనీలో, ఇళ్లను నిర్మించుకుంటున్న లబ్దిదారులు డిసెంబర్ 21 లోపు ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయాలని, ముద్దనూరు ఎంపీడీవో వెంకటరమణ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన హౌసింగ్ ఏఈ రవికుమార్ తో కలిసి కొత్తపల్లి గ్రామంలోని జగనన్న హౌసింగ్ కాలనీ పరిశీలించారు.ఈ సందర్భంగా హౌసింగ్ లబ్దిదారులకు సూచనలు ఇచ్చారు.డిసెంబర్ 21న కొత్తపల్లి గ్రామంలోని జగనన్న హౌసింగ్ కాలనీలో, ఇనాగరేషన్ జరగాలని, ఆ ప్రకారము లబ్దిదారులు డిసెంబర్ 21 లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ తో పాటు వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు,

# సుబ్రమణ్యస్వామికి షష్టి పూజ

**రాయచోటి టౌన్.నవంబర్ 29 ప్రభాతవార్త**



వీరభద్రస్వామి దేవస్థానం నందు మంగళ వారం సుబ్రమణ్య స్వామి షష్టి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సదర్భంగా స్వామి వారికి స్థానిక భక్తులు అంగరంగ వైభవంగా అభిషేకాలు అర్చనలు చేసి పుష్పాలతో అలంకరించి స్వామివారి మొక్కులు తీర్చుకుని భక్తులుకు ఆలయ అర్చకులు తీర్దప్రసాదాలు అందజేసి వీరిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పోలంరెడ్డి విజయమ్మ, మున్సిపల్ వైస్‌చైర్మన్ పోలంరెడ్డి దశరధరామిరెడ్డి, ఆలయ కమిటి సభ్యులు నాగభూషణం, సురేష్, ఆలయ ఈవో డివి రమణారెడ్డి ఈ అభిషేకాలలో పాల్గొన్నారు.

# అప్పులబాధతో యువ రైతు ఆత్మహత్య

**ఒంటిమిట్ట నవంబర్ 29 ప్రభాతవార్త:**



మండలంలోని తప్పెటవారిపల్లికు చెందిన యువరైతు వెంకటసుబ్బారెడ్డి(43) అప్పుల బాదతో ఆత్మహత్య చేసుకున్నరు.తన ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతునికి బార్య ఇద్దరు పిల్లలు వున్నారు.మృతునికి మూడు ఎకరాలు పోలం ఉండేది. ఆది మునకప్రాంతంలో మునిగిపోయింది.మూడు ఎకరాలను కౌలుకు తీసుకోనిఅప్పు చేసి పంట సాగు చేశారు.పంట నష్టం వచ్చింది.ఈ మేరకు పోలీసులు కేసు నమెదు చేశారు.

# సెల్ రిపేరుకు డబ్బులు ఇవ్వలేదని యువకుడు ఆత్మహత్య

**రాజంపేట అర్బన్, నవంబరు 29 ప్రభాతవార్త**

సెల్ పనిచేయకపోవడంతో రిపేరు చేయించుకొనేందుకు తల్లిదండ్రులు డబ్బులు ఇవ్వలేదని రాజంపేట పట్టణం ఎన్‌టిఆర్ కాలనిలో నివాసం ఉంటున్న జంగేశ్వర్(16) అనే యువకుడు ఆత్మహత్య చేసుకొన్నాడు. గుళికల మందు కావడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు కడప రిమ్స్‌కు తరలించాలని సూచించారు. రిమ్స్‌కు తరలిస్తుండగానే మార్గమధ్యంలో జంగేశ్వర్ మరణించాడు.మన్నూరు పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళల కోలాటం

### మహిళలకు అభిరుచి సామాగ్రి బహూకరణ - పత్తిరాజాగారి శ్రీనివాసులు

**బద్వేలు అర్బన్, నవంబరు 29 ప్రభాతవార్త :**



సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఆర్యవైశ్య మహిళలు కోలాటం కార్యక్రమాన్ని నిర్వహించి అందరినీ అలరించడం ఎంతో సంతోషకరం అని అభిరుచి కంపెనీ డీలర్ పత్తిరాజాగారి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్యవైశ్య యువజన సంఘం వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన వెండి సామాగ్రి వితరణ కార్యక్రమంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకునే విధంగా చేపట్టిన కోలాటం అందరినీ అలరించింది. కోలాటం నిర్వహించిన పలువురు ఆర్యవైశ్య మహిళలకు సుమారు 10 వేల రూపాయలు విలువ చేసే అభిరుచి కంపెనీకి చెందిన ఊరగాయలు, పసుపు, కుంకుమ, కారం పొడి, ధనియాల పొడి, రసం పొడి, సాంబారు పొడి, గరం మసాల, రాగి పిండి, అప్పడాలు సామాగ్రిని పత్తిరాజాగారి శ్రీనివాసులు, సతీమణి సుజాత కుటుంబ సభ్యులు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి సన్నిధిలో వారి చేతుల మీదుగా అందజేశారు. యువజన సంఘం కమిటీ సభ్యుల సేవలను వారు అభినందించారు.







